ఐసీడీఎస్ జిల్లా అధికారిగా సబిత

సబితకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలుకుతున్న ఇన్‌చార్జి అధికారి, కార్యాలయ సిబ్బంది

ఎదులాపురం, ఫిబ్రవరి 7 : మహిళా, శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారిగా ఎం సబిత బాధ్యతలు స్వీకరించారు. బుధవారం జిల్లా సంక్షేమ కార్యాలయంలో ఇన్‌చార్జి అధికారి కే మిల్కా నుంచి బాధ్యతలు తీసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సంక్షేమ అధికారిగా పని చేస్తున్న ఎం సబితను ఆదిలాబాద్ జిల్లాకు బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. బాధ్యతలు స్వీకరించిన ఆమెకు ఇన్‌చార్జి అధికారి మిల్కా, డీసీపీవో రాజేంద్రప్రసాద్, సఖీ కేంద్రం నిర్వాహకురాలు సరస్వతి, మహిళా సాధికారత జిల్లా కోఆర్డినేటర్ యశోద, కార్యాలయ సిబ్బంది మెసిన్, అవినాశ్ పుష్పగుచ్ఛం అందజేశారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచాలి

అన్వితకు జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేస్తున్న డీఈవో ప్రణీత

భీంపూర్, ఫిబ్రవరి 7 : సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం నిర్వహించిన ప్రతిభా పరీక్షలో జిల్లాలో మేటిగా నిలిచిన తొమ్మిది మంది విద్యార్థులు ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షల్లో గెలుపొందాలని డీఈవో ప్రణీత ఆకాంక్షించారు. జిల్లా కేంద్రంలో బుధవారం డీఈవో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులతో కలిసి విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. భీంపూర్ మండలం కరంజి(టీ) జడ్పీఎస్ఎస్‌లో పదో తరగతి విద్యార్థిని రెడ్డి అన్విత తెలుగు విభాగంలో జిల్లాలో మేటిగా నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నిపాని హెచ్ఎం , సాంఘిక ఉపాధ్యాయుల ఫోరం ప్రతినిధి బెడోడ్కర్ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారికి సన్మానం

ప్రత్యేకాధికారిని సన్మానిస్తున్న నాయకులు

బోథ్, ఫిబ్రవరి 7 : సోనాల గ్రామ పంచాయతీకి నూతనంగా వచ్చిన ప్రత్యేకాధికారి ఎంపీవో మహేందర్ రెడ్డిని బుధవారం కాంగ్రెస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రత్యేక చొరవ చూపించాలన్నారు. కలిసికట్టుగా పని చేసి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు చెల్లపల్లి అనిల్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ రమేశ్ బత్తుల, గాజుల పోతన్న, విజయ్ భాస్కర్ రెడ్డి, కసిరె పోతన్న, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

ఇచ్చోడ, ఫిబ్రవరి 7: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం ఆయన భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతమ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ సుభాష్, బీఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

శబరిమాతా ఆలయంలో పూజలు

కోకస్‌మన్నూర్ గ్రామంలోని శ్రీ శబరిమాతా ఆలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిమార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

తాంసి(తలమడుగు), ఫిబ్రవరి 7: తలమడుగు మండలం సుంకిడి గ్రామంలోని హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయాన్ని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ సందర్శించారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. కుచులాపూర్ సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కార్యకర్తలకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కేసీఆర్ ప్రభుత్వం కృషి చేసిందని వెల్లడించారు. రానున్న రోజుల్లో బోథ్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు స్వప్న రత్న ప్రకాశ్, కేదారేశ్వర్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, తోట వెంకటేశ్, అభిరాంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇచ్చోడ : శబరిమాతా ఆలయంలో పూజలు చేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బాధిత కుటుంబాలకు పరామర్శ

బోథ్, ఫిబ్రవరి 7 : ఘన్పూర్ గ్రామానికి చెందిన భగవాన్ దాస్ రిటైర్డ్ వీఆర్‌వో సతీమణి పార్వతీబాయి, సోనాలకు చెందిన భూమాబాయి మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాజీ సింగ్, నాయకులు ఉన్నారు.

మాజీ సర్పంచ్, పాలకవర్గానికి సన్మానం

మాజీ సర్పంచ్ గాదె సమతను సన్మానిస్తున్న గ్రామస్తులు

నేరడిగొండ, ఫిబ్రవరి 7 : వడూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గాదె సమత, పాలకవర్గ సభ్యులను గ్రామస్తులు బుధవారం శాలువాలతో సన్మానించారు. ఇటీవల పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో గ్రామస్తులు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ సంతోష్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు గాదె శంకర్, రాములు, నవీన్, శ్రీకాంత్, చంద్రశేఖర్, జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం భూమారెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

ఉట్నూర్‌రూరల్: రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 7 : మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం సాయిరాంనగర్, లక్కారం, సుద్దగూడ, కల్లూర్‌గూడ, ఘన్‌పూర్ గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం సుద్దగూడలో గ్రామస్తులు ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో తిరుమల, మత్తడిగూడ మాజీ సర్పంచ్ మడావి యశోదబాయి, మోతీరాం, లక్కారం మాజీ సర్పంచ్ రాథోడ్ జనార్దన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఖయ్యూం, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పటేళ్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉట్నూర్, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని సాయినగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణానికి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి

జైనథ్, ఫిబ్రవరి 7: జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని ఆదిలాబాద్ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కిషన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఐకేపీ సిబ్బందికి ఈజీఎస్‌పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి గ్రామ పంచాయతీకి 50 మంది కూలీలు మించకుండా చూసుకోవడంతో పాటు వేసవిలో పనులు లేని వారికి జాబ్‌కార్డులు అందించాలన్నారు. దీంతో సెల్ఫ్ ఆఫ్ వర్క్‌లకు సంబంధించిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. నర్సరీల నిర్వహణ, మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ రవీందర్, ఏపీపీ కృష్ణారావ్, జైనథ్ ఎంపీడీవో గజానన్‌రావ్, ఏపీవో వెంకటమరణ, ఐకేపీ ఏపీఎం భగవాండ్లు, మండల ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిసెట్లు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ కిషన్

సోనాపూర్‌లో వైద్య శిబిరం

నార్నూర్, ఫిబ్రవరి 7 : సోనాపూర్ గ్రామంలో వైద్యాధికారి రాంబాబు ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దుబార్‌పేటల్‌లో..

ఇచ్చోడ, ఫిబ్రవరి 7: దుబార్‌పేట్ గ్రామంలో బుధవారం పీఎం జన్‌మన్ వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య సిబ్బంది సికిల్ సెల్ ఎనిమియా, బీపీ, షుగర్, క్యాన్సర్, టీబీ, లెప్రసీపై అవగాహన కల్పించారు. 60 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, సుధ, పద్మ, హెల్త్ అసిస్టెంట్లు రాజ్‌కిరణ్, మౌనిక. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 7: మున్సిపల్ కార్మికులంతా ఈ నెల 16న చేపట్టే దేశ వ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆదిలాబాద్‌లోని మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శైలజను కలిసి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, నాయకులు దర్శనాల నగేశ్, అగ్గిమల్ల స్వామి, జనార్దన్, నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 7 : జిల్లా ఉపాధి కల్పన శాఖ ద్వారా కల్పిస్తున్న అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధికారి మిల్కా అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించారు. స్పందన స్ఫూర్తిలో లోన్ ఆఫీసర్, ఫైనాన్షియల్ లిమిటెడ్‌లో బ్రాంచ్ మేనేజర్ ఉద్యోగానికి 98 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వారి పత్రాలను పరిశీలించి అర్హతగల వారిని పేర్లను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ గోవర్ధన్, జూనియర్ అసిస్టెంట్ జయశ్రీ, స్పందన స్ఫూర్తి ప్రతినిధులు రాము, సుందర్శన్, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మిల్కా

పారిశుధ్యంపై అవగాహన

ఇచ్చోడ, ఫిబ్రవరి 7: సిరిచెల్మ, బాబ్జీపేట్, కేశవ్‌పట్నం గ్రామాల్లో ప్రత్యేకాధికారి జాదవ్ రామారావ్ ఆధ్వర్యంలో దుకాణాదారులు, గ్రామస్తులకు ప్లాస్టిక్ కవర్లు, పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణ యజమానులు, ప్రజలు, ఇండ్ల ఎదుట, రోడ్డుపై చెత్త వేస్తే రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అజీమ్, కార్యదర్శి రాజు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ప్రత్యేకాధికారి జాదవ్ రామారావ్

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

పరిశ్రమను జనావాసానికి దూరంగా తరలించండి

ఆందోళన చేస్తున్న కాలనీ వాసులు

ఎదులాపురం, ఫిబ్రవరి 7 : ఆదిలాబాద్‌లోని పిట్టలవాడలో గృహాలకు ఉపయోగించే (లప్పం) పీవోపీ పరిశ్రమను జనావాసాలకు దూరంగా తరలించాలని కాలనీవాసులు బుధవారం పరిశ్రమ గేటు ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసుడు, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు విజ్జగిరి నారాయణ మాట్లాడుతూ పరిశ్రమలో శబ్దం, విపరీతమైన దుమ్ము ధూళి, దుర్గంధం వాసనతో చిన్నారులు, వృద్ధులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. వెంటనే పరిశ్రమను జనావాసాలకు దూరంగా తరలించాలని మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ నరేందర్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. కార్యక్రమంలో కాలనీవాసులు జీవన్, అబ్బు, లత, అభిమాన్, దౌలత్‌రావ్, శ్రీకాంత్, చిరంజీవి, వెంకటేశ్, విజయ్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



సైడ్‌డ్రైనేజీ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 7 : మండలంలోని కొలాంగూడ, దంతన్‌పల్లి, మత్తడిగూడ గ్రామాల్లో 15వ పంచవర్ష ప్రణాళిక నందు మంజూరైన నిధులు, ఎంపీపీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి బుధవారం ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా మండలంలోని కొలాంగూడ, తేజాపూర్, మత్తడి సుంగుగూడ, శ్యాంపూర్, నడ్డంగూడ, లింగోజితండా ఎక్స్‌రోడ్, చాందూరి గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో దంతన్‌పల్లి ఎంపీటీసీ కొడప అనసూయ, మాజీ సర్పంచ్ మడావి యశోదబాయి, గ్రామస్తులు మోతీరాం, సోనేరావ్, లేతు పాల్గొన్నారు.

మెరుగైన విద్యనందించాలి

నార్నూర్, ఫిబ్రవరి 7 : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని ఎంఈవో రాపెల్లి ఆశన్న ఉపాధ్యాయులకు సూచించారు. గాదిగూడ మండలం కొలామ(జీ), ఎస్సీగూడ, బుద్ధగూడ, మారుగూడ, లోకారి(కే) గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను బుధవారం సందర్శించారు. ఉపాధ్యాయ, విద్యార్థుల హాజరును పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలు పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు. విద్య ప్రమాణాలు పెంచాలన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

రమాబాయిని ఆదర్శంగా తీసుకోవాలి

బోథ్, ఫిబ్రవరి 7 : మహిళలందరూ రమాబాయి అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని బోథ్ ఏఎంసీ డైరెక్టర్ అమృత్‌రావ్ పాటిల్ అన్నారు. బుధవారం సోనాలలోని అంబేద్కర్ భవనంలో రమాబాయి అంబేద్కర్ 125వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రమాబాయి మహిళా మండలి సభ్యులు జ్యోత్స్న, ఆత్మ డైరెక్టర్ తిరుమల పాటిల్, లక్ష్మి, చక్రవర్తి, సంతోష్, దేవ్‌రావ్, లక్ష్మణ్, మహార్ సంఘం అధ్యక్షుడు శ్యాంరావ్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంలోని జై భీంనగర్ బుద్ధ విహార్‌లో బుధవారం రమాబాయి అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ డాక్టర్ మాధవ్ మస్కే, రమాబాయి మహిళా మండలి సభ్యులు, మాధవ్ ససానే, గోవింద్ బుద్ధే, కుశల్, కిషన్, శంకర్ పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి రమాబాయి

నార్నూర్, ఫిబ్రవరి 7 : మహిళలకు ఆదర్శమూర్తి రమాబాయి అంబేద్కర్ అని మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని త్రిర్న బుద్ధవిహార్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అసోసియేషన్ సభ్యులు రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సురేశ్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, డైరెక్టర్ దుర్గే కాంతారావ్, మాజీ సర్పంచ్‌లు రూప్‌దేవ్, గోవింద్, నాయకులు పాల్గొన్నారు.

బోథ్: రమాబాయి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఏఎంసీ డైరెక్టర్ అమృత్‌రావ్ పాటిల్

ఉట్నూర్ రూరల్, ఫిబ్రవరి 7 : శ్యాంపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో రమాబాయి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జాదవ్ జగదీశ్, మల్లిక, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బండి సుధాకర్, ఉపాధ్యక్షుడు దాసం రాజేశ్వర్, దాసరి అరుణ్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, కార్యదర్శి సంజయ్, అంజన్న, దాకురి రాములు, చిట్టిమల్ల వెంకటేశ్, హరీశ్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 7: మండల కేంద్రంలోని బుద్ధనగర్‌లోని అంబేద్కర్ భవనం, మిలింద్‌నగర్‌లోని బుద్ధ విహార్‌లో దళితులు, బౌద్ధ ఉపసకులు, దళిత సంఘాల నాయకులు, ఆయా పార్టీల నాయకులు రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దళితులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌రూరల్ : రమాబాయి అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: మిలింద్‌నగర్‌లోని బుద్ధవిహార్‌లో..

అధ్యాపకుడికి పీహెచ్‌డీ పట్టా

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 7 : జిల్లా కేంద్రంలోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగంలో ఆంగ్ల సీనియర్ అధ్యాపకుడిగా పని చేస్తున్న చింతకుంట్ల నర్సయ్య ఆంగ్లంలో పీహెచ్‌డీ పట్టా సాధించాడు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ పీ భరద్వాజ, విభాగాల అధిపతులు ఆంగ్ల సీనియర్ అధ్యాపకుడు సీహెచ్ నర్సయ్యను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచయిత దేవదత్ పట్నాయక్ ఎంపిక చేసిన నవలలో భారతీయ జీవితానికి సంబంధించి పౌరాణిక వివరణలు అనే అంశంపై చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ హైదరాబాద్ ఆంగ్ల విభాగ ప్రొఫెసర్ దామోదర్ పర్యవేక్షణలో మూడున్నర సంవత్సరాల పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథం సమర్పించి ఉత్తీర్ణులయ్యారన్నారు. కార్యక్రమంలో విభాగాల అధిపతులు రాజ్‌కుమార్, వీరస్వామి, రాజన్న, సుజయ్, అనిల్ కుమార్ చౌహాన్, పరిపాలన అధికారి రాజేశ్, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సయ్యను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ భరద్వాజ

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

ఎదులాపురం, ఫిబ్రవరి 7 : రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మారెడ్డి, పడగంటి కిష్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్‌కు చెందిన శరత్ మాక్సి విజన్ కంటి దవాఖాన వైద్యులు పరీక్షలు చేస్తారని పేర్కొన్నారు. విశ్రాంత ఉద్యోగులు, పోలీస్ డిపార్ట్‌మెంట్ (ఆరోగ్య భద్రత కార్డు కలిగిన వారు), సింగరేణి ఉద్యోగులు, జర్నలిస్టులకు నగదు రహిత శస్త్రచికిత్స అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

నార్నూర్, ఫిబ్రవరి7 : మండల కేంద్రంలోని ఖాందేవ్ జాతరలో కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, వాలీబాల్ పోటీలు బుధవారం ముగిశాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తొడసం నాగోరావ్, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, సహకార సంఘం డైరెక్టర్ కాంతారావు, బీఆర్ఎస్వీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేశ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉండాలి

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 7: గ్రామీణ ప్రాంతంలోని మహిళలు అన్ని రంగాల్లో ఆదర్శంగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమ్ర ఈశ్వరీబాయి అన్నారు. బుధవారం వడగాం గ్రామానికి చెందిన ఇంద్రాయి మండల మహిళా సమాఖ్య సభ్యురాలు ఆత్రం భీంబాయిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్రం భీంబాయి మండల మహిళా సమాఖ్యలో కీలక పాత్ర పోషించి మహిళలను చైతన్య చేసిందన్నారు. పొదుపు పాటించడంతో పాటు బ్యాంకు రుణాలు తీసుకొని తిరిగి చెల్లించడంలో మహిళలకు అవగాహన కల్పించిందన్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు

బజార్‌హత్నూర్, ఫిబ్రవరి 7: పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో రాథోడ్ రాధ పేర్కొన్నారు. దిగ్నూర్, రాంపూర్ గ్రామాల్లో చేపడుతున్న పారిశుధ్య పనులను బుధవారం ఆమె పరిశీలించారు. గ్రామాల్లోని కాలనీలు శుభ్రంగా ఉంచుతూ పల్లె ప్రగతి పనులపై నిరంతరం దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎంపీడీవో వెంట పంచాయతీ కార్యదర్శి మౌనిక, గ్రామస్తులు ఉన్నారు.

రహదారి నిబంధనలు పాటించాలి

ఎదులాపురం, ఫిబ్రవరి 7 : రహదారి నిబంధనలు తప్పనిసరిగా ప్రతి వాహనదారుడు పాటించాలని జిల్లా రవాణా శాఖ అధికారి మనోహర్ అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో వాహనదారులకు అవగాహన కల్పించారు. మాసోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. వాహనం నడిపేటప్పుడు వాహనదారుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో ఏఎంవీఐ మహేశ్, మావల ఎస్ఐ విష్ణువర్ధన్, ట్రాఫిక్ ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

పెర్సపేన్ ఆలయ నిర్మాణానికి భూమిపూజ

జైనథ్(బేల), ఫిబ్రవరి 7 : బేల మండలం సాంగ్వి గ్రామంలో బుధవారం కోరెంగ యశ్వంత్‌రావ్ మహారాజ్, సమాకా హాజరై పెర్సపేన్ ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. కోరెంగ యశ్వంత్‌రావ్ మహారాజ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఏర్మ షేకు పటేల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామాలయ ధ్వజ స్తంభం నిర్మాణానికి విరాళం

జైనథ్, ఫిబ్రవరి 7: లక్ష్మీపూర్‌లో నిర్మిస్తున్న శ్రీ రామాలయ ధ్వజస్తంభానికి మాజీ స్పిన్నింగ్ మిల్ చైర్మన్ దివంగత అలిశెట్టి నారాయణ తనయుడు హైదరాబాద్ నారాయణ కళాశాల విద్యా సంస్థల డీన్ అలిశెట్టి కృష్ణకుమార్ రూ.81వేలు విరాళంగా అందజేసి ఉదారతను చాటుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతి, వసంత్‌రావ్, గాజెంగుల స్వామి పాల్గొన్నారు.